# లవ్ లెటర్స్



# లవ్ లెటర్స్



రచన : శైలి

వెల : రూ.50.00

# Love Index


ఇదే నా మొదటి ప్రేమలేఖ ---------- 6
తొలిసారి నిన్నూ చూసింది మొదలు ---------- 9
ఫీల్ మై లవ్ ---------- 10
అమ్మాయిల మనసు గెలుచుకోవడం ఎలా ? ---------- 11
ప్రేమ... ప్రేమ... ప్రేమ ---------- 12
వన్ సైడ్ లవర్స్‌కి కొన్ని సూచనలు ---------- 13
మీకు నచ్చిందేమిటి? ---------- 14
ప్రేమించుకుందాం రండి ---------- 15
ప్రేమించడం నేర్చుకోండి ---------- 19
ప్రేమ గొప్పతనం ---------- 21
అందమైన మనసు ---------- 22
ప్రేమవాంఛ ---------- 23
ప్రేమంటే సులువుకాదురా...! ---------- 24
ప్రేమ కలలు ---------- 25
లవ్ ఫీలింగ్స్ ---------- 26
ఎలా ప్రేమించాలి...? ---------- 26
లవ్ కౌన్సిలింగ్ ---------- 27
ప్రేమా ఏది నీ చిరునామా ? ---------- 27
ప్రేమించడం కష్టమే...? ---------- 28
నిజమైన ప్రేమ ---------- 29
మనసు ముచ్చట్లు ---------- 30
నీ నవ్వు చెప్పింది నాతో...! ---------- 31
గులాబి గుసగుసలు ---------- 34
ప్రేమ కానుక ---------- 35
ప్రేమకు స్వేచ్ఛ ---------- 36
వాస్తవానికి !.. ఊహకీ మధ్య ..!! ---------- 37
జీవించడం నేర్చుకో..!! ---------- 39
సమ్మోహనశక్తి ---------- 41
ఆకర్షించడం ఓ కళ ! ---------- 43
మీది ఆకర్షణా .... ప్రేమా ? ---------- 45
మరి ప్రేమయితే... ---------- 46
ప్రేమలోని ప్రత్యేకత ---------- 47
ప్రేమ సాన్నిహిత్యం ---------- 49
ప్రేమలేఖ వ్రాయడం ఎలా ....? ---------- 51
ప్రేమలేఖలు ---------- 53 నుండి 87

# ప్రేమ కానుక

**ఈ ప్రేమ పుస్తకాన్ని మీ స్నేహితులకో. మీ లవర్‌కో గిఫ్ట్‌గా ఇవ్వండి.**



TO

____________________

____________________

____________________

ప్రేమతో...........

**Presented By**

# ఇదే నా మొదటి ప్రేమలేఖ...

రాత్రి పది గంటలు అయ్యింది. శకుంతల ప్రక్కనవున్న లేడిపిల్లని పట్టించుకోకుండా దుష్యంతుడు గురించి విరహవేదనతో వున్న బొమ్మ లేతరంగులో ముద్రించిన లెటర్ ప్యాడ్‌ను ముద్దుపెట్టుకొని సారగ్ దీర్ఘాలోచనలో మునిగి వున్నాడు.

అప్పటికీ తను ఒక డజను కాగితాలు సగంరాసి వుండలా చుట్టి పక్కన పడేశాడు. ఏది రాసినా ,ఎలా రాసినా అతనికి సంతృప్తి కలిగించటం లేదు.

ఇంటర్ సీనియర్ చదువుతున్న సాగర్‌కి ఇంటర్ జూనియర్ చదువుతున్న సంధ్యతో పరిచయమై ఏడాది దాటే వుంటుంది. ఆమెది సాగర్ ఇంటిదగ్గర్లో వున్న ఇల్లే. సంధ్య తల్లి సుజాత, సాగర్ తల్లి సూర్యకుమారికి వున్న పరిచయంవల్ల సంధ్య కూడా సాగర్ ఇంటికి తరచుగా వస్తూ వుండేది. సూర్యకుమారిని సంధ్య 'అత్తయ్యా' అని పిలిచినప్పుడల్లా సాగర్‌కి మధుర స్వరాలు విన్నట్లుగా వుండేవి.

సాగర్, సంధ్య సన్నిహితంగా మాట్లాడుకునే వాళ్ళు ఆ అమ్మాయిపట్ల మోహన్‌కి అమితమైన ఆరాధనా భావం ఏర్పడింది. ఆమె మీద తనకున్న ప్రేమను వ్యక్తం చేయాలని చాలాసార్లు గట్టిగా అనుకున్నాడు. కాని సంధ్య ఎదురుపడితే ఏమీ మాట్లాడలేకపోయేవాడు. గొంతు పెకిలేది కాదు. తన మనసులో వున్న మాట చెబితే ఏమి అనుకుంటుందో అని భయంతో అతని గుండెలు దడదడలాడేవి. అందుకనే తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడానికి ప్రేమలేఖ రాయాలని నిర్ణయించుకుని అందమైన లెటర్ ప్యాడ్ కొన్నాడు. కాని తన మనసులో భావానికి అక్షర రూపం యివ్వడం. ఎలాగో తెలియక అతను గింజుకుంటున్నాడు.

ఇలాంటి పరిస్థితి చాలా మంది యువకులకు ఎదురయ్యే వుంటుంది. మనసులో ఒక అమ్మాయిపట్ల ప్రగాఢమైన యిష్టం ఏర్పడుతుంది. ఆమెతో స్నేహం వుంటుంది. అన్నీ మాట్లాడగలిగినా ఆమెపై వున్న ప్రేమ గురించి ఆమె మనుసుకు హత్తుకునేలా చెప్పటానికి మాటలు చాలవు అనిపించవచ్చు. ఆమెకు తన ప్రేమను సరైన రీతిలో వ్యక్తీకరించకపోతే ఆమె తిరస్కరిస్తుందని భయం వుండడం వల్ల కావచ్చు. ఇలాంటి సందర్భాలలో ప్రేమలేఖ ఒక మంచి 'మీడియా'గా ఉపయోగపడుతుంది. ఈ విషయాన్ని ఆత్రేయగారు ఒక సినిమా పాటలో హృదయగమంగా వ్యక్తీకరించారు.

“ఇదే నా మొదటి ప్రేమలేఖ రాశాను నీకు చెప్పలేక, ఎదుటపడి మనసు విప్పలేక తెలుపుటకు భాష చేతకాక”

సహజంగా టీనేజ్ అనగానే ఎవరికైనా గుర్తువచ్చేది ప్రేమా!రోమాన్స్‌లే!టీనేజ్ లవ్ మీద చిరకాలంగా ఎన్నో కావ్యాలు,దృశ్యరూపకాలు,చలనచిత్రాలు వెలువడ్డాయి. ఇంకా వెలువడుతున్నాయి.

ప్రతి మనిషీ రకరకాల ఇంద్రియానుభూతులకు లోనవుతూ వుంటాడు. సంతోషం ,కోపం,ఉద్రేకం, దుఃఖం,సెక్స్ కోరికలు ఇవన్నీ ప్రధానంగా శారీరకమైనవే కానీ ప్రేమ తద్భిన్నమైనది. మౌలికంగా ఇది హృదయసంబంధి.

యుక్త వయస్సు వచ్చినవాళ్ళను ప్రేమించమని ఒకళ్ళు చెప్పనవసరం లేదు. వయసుతోపాటే ప్రణయానుభూతులు మనస్సులో ఉత్పన్నమవుతాయి. మనసుకు నచ్చిన మనిషిమీదే సకల ఆలోచనలూ లగ్నమైపోతాయి. ఎప్పుడూ ఆమె సాన్నిధ్యంలోనే వుండాలని ఆమెతో మాట్లాడుతుండాలని బలీయమైన కాంక్ష ఏర్పడుతుంది.

అపరిచితుల మీద కూడా ప్రేమ ఏర్పడటం జరుగుతుంది ఆమె అందమో!లేక ఏ విశిష్టతో మనసును ఆకట్టుకోవచ్చు. తరచుగా చూడడం వల్ల పరిచయం లేకపోయినా రోజూ ఒకరినొకరు ఎదురుకావడం వల్ల అవ్యక్తమైన అనుభూతి కలిగి ప్రేమగా పరిణతి చెందవచ్చు. సాధారణమైన యిష్టానికి,గాఢమైన ప్రేమకీ మధ్య చాలా వ్యత్యాసం వుంటుంది.. ఇష్టం అనేది స్థిరమైన సంకల్పబలం కలిగి వుండదు. కానీ ప్రగాఢమైన ప్రణయభావన హృదయాంతరాల్లో చేరుకుని వుంటుంది. తాను ప్రేమించిన వ్యక్తి తిరస్కరించినప్పటికీ ఆ వ్యక్తీ పట్ల ప్రేమ అంత సాధారణంగా తొలగిపోదు. ప్రేమ వైఫల్యాల వల్ల ఆత్మాహుతులకు పాల్పడడం కూడా అందువల్లనే.

తొలి యవ్వన దశలో ఉరకలెత్తుతూ వుంటుంది. ఆ దశలో ప్రణయంకూడా మహోన్నతంగా జలపాతంలా వుంటుంది. దాని దూకుడు ఉద్వేగం ,ప్రళయ కల్లోల ఝరి వేగంగా వుంటుంది. ఈ కారణంగానే ప్రేయసి తిరస్కరించిందనో, ప్రియుడు నిరాకరించాడనో లేక తమ పెద్దలు తమ వివాహానికి ఎట్టి పరిస్థితులలోనూ అంగీకరించబోమని అనటం వల్లనో కొందరు అపార్థాలు తెచ్చిపెట్టుకుంటారు. చంపటానికి, చావటానికి సిద్ధపడుతుంటారు.

ఇలాంటి తీవ్రమైన ప్రణయోద్వేగానికి లోనైన వారు అవతలి వ్యక్తికి కూడా యిష్టాయిష్టాలు వ్యక్తిగత అభిరుచులు వుంటాయని ప్రేమించటానికిగాని

ప్రేమించకపోవటానికి గానీ ,వారికి సంపూర్ణ స్వాతంత్ర్యం వుందని గ్రహిచటం అవసరం. ప్రేమ శాసించి పొందలేం,బలవంతంగా మొగ్గల్ని వికసించలేం. వివేచనతో నిగ్రహంతో వ్యవహరించటం అందరికీ క్షేమదాయకమని గ్రహించటం అవసరం. ప్రియుడు ప్రియురాలితో నిర్లక్ష్యం చేసినపుడు హత్యలకూ,ఆత్మహత్యలకూ పాల్పడనవసరంలేదు. అది ఎవ్వరికీ శ్రేయస్కరం కాదు. ఒకసారి ప్రేమ విఫలమైపోయినప్పుడు,జీవితం సర్వనాశనం అయిపోయిందనుకోవడం అజ్ఞానం తప్ప మరొకటి కాదు. జీవితంలో ప్రేమ ప్రధానమైనదే కానీ ప్రేమ ఒక్కటే జీవిత సర్వస్వం కాదు. చాలా మంది టీనేజర్స్ తమ గర్ల్ ఫ్రెండ్ తమని నిరాకరించినదని బార్లకు వెళ్లి నిషాలో మునిగిపోయే ప్రయత్నం చేస్తూ వుంటారు. ప్రేయసి నిరాకరించిన బాధను మరచిపోవటానికి అలా చేస్తున్నామనుకుని ఆత్మవంచన చేసుకుంటారు. తాగుడు తనను తాను చంపుకున్న దేవదాసు పాత్ర కూడా ఆ నవల ప్రారంభంలో తన జీవితం ఎవ్వరికీ ఆదర్శప్రాయం కాదని స్పష్టంగానే చెబుతుంది.

అందుకని ప్రణయ వైఫల్యానికి కృంగిపోకుండా జీవితానికి కొత్త లక్ష్యాలను నిర్దేశించుకోవటం ,ఆ లక్ష్యసాధనలో నిమగ్నమైన మనసును మళ్ళించుకునే కృషి చేయటం అవసరం, అనుసరణీయం.

## నువ్వు - నేను

ఈ రోజు నా పుట్టిన రోజు, నేను చెప్పిన మాటవిని నువ్వు చిరునవ్వు నవ్వి ఊరుకున్నావ్. కానీ నేను చిన్న బుచ్చుకున్నాను. నువ్వు హ్యాపీ బర్త్‌డే అనో, మెనీ హ్యాపీ రిటర్న్ అనో విష్ చెయ్యాలని నా ఆశ. నీ నుంచి నాకు ఎటువంటి రెస్పాన్స్ ఉండదు. చిరునవ్వు తప్ప. ఈరోజు మన పెళ్లి రోజు. ఏ గుడికో, సినిమాకో వెళదామంటావేమో అనుకుంటా. నేను గుర్తు చేసే వరకు నీకు ఆ విషయమే గుర్తుండదు. నీకు మామూలుగా అనిపించే ఈ విషయాలు నాకు ఎంతో అపురూపమైనవని నా పుట్టిన రోజునాడు నువ్వు నన్ను అభినందించాలని, మన పెళ్లి రోజుకు ఓ ప్రత్యేకత ఉండాలని చెప్పాలనుకుంటా. నా మాటలు పెదవి విప్పి బయటకు రావు. బహుశా నువ్వు చిన్న బుచ్చుకుంటావనేమో....

# తొలిసారి నిన్నూ చూసింది మొదలు...

ఫోన్ పలకరింపులూ సంక్షిప్తసందేశాలూ ఈ-కార్డు అభినందనలూ విడియో వీక్షణాలు... మారిన తరానికి ఇవన్నీ సహజమే. కానీ మధుర భావాలను అక్షరాల్లో పొందుపర్చడం.... మొదటిసారి ప్రేమలేఖ అందుకున్నపుడు కలిగే తడబాటు... దాన్ని విప్పి చదువుతున్నపుడు కలిగే మధురోహాలు...

అయ్‌బాబోయ్, ఎంత మిస్సయిపోతున్నామో ఏమైనా అర్థమవుతోందా!

ఎస్సెమ్మెస్‌లూ ఈ-కార్డులూ పిజ్జాబర్గర్ల లాంటివైతే ప్రేమలేఖలు అవకాయ ముద్దలాంటివి. వాటి రుచి వాటిదే. అపుడప్పుడూ పాత కూడా వింతే ఆ 'పాత' మధురమని పెద్దలు అననే అన్నారు కదా

ప్రేమలేఖ ఎలా రాయాలన్న సందేహం వద్దు. మనసు పెడితే మాటలు వాటంతటవేతన్నుకొస్తాయి. భావాలు పెల్లుబుకుతాయి..

అప్పటికే కష్టమనుకుంటే సింపుల్‌గా రెండు ముక్కల్లో...

నువ్వంటే నాకెందుకిష్టమంటే... ఎంతిష్టమంటే...

అనుకొని మొదలుపెట్టండి. అటుపై రాయడానికి పేజీలే సరిపోవు.

మీ భాషలో అందం ఉండకపోవచ్చు భావాల్లో స్పష్టత లేకపోవచ్చు. కాని మీ మనసులోని ప్రేమ మాత్రం ప్రియభాగస్వామి మనసును సూటిగా తాకి తీరుతుంది.

ఆ ఫీలింగ్ రోజులతరబడి వెంటాడి మనసును కవ్విస్తుంటుంది.

మరింకెందుకాలశ్యం... వెంటనే లేచి పెన్నూ, పేపర్ పట్టండి.

ఒక ప్రేమలేఖ... ఈ రోజును మీ జీవితంలో మరుపురాని రోజుగా మార్చేయొచ్చు మరి!

# ఫీల్ మై లవ్

గాలి, నీరు, నిప్పు, నింగి, నేల.... పంచభూతాలు ఈ ప్రపంచాన్ని సృష్టించాయి. ప్రేమ.... ఒక్కటే ఈ చరాచర ప్రకృతిలో మనిషిని అందంగా సృజించింది. భూమిమీద తప్ప మిగతా గ్రహాల మీద జీవం ఆవిర్భవించకపోవడానికి అనువైన వాతావరణం లేక కాదు... అవసరైమన ప్రేమ లేకపోవడమే! రెండు అణువుల హైడ్రోజన్, ఒక అణువు ఆక్సిజన్ కలిస్తే నీటి బిందువు. ఒక ఆడ, ఒక మగ కలిస్తే అది ప్రేమ సింధువు....

భూమికి 'ఓజోన్' పొరలాగ, లైఫ్‌లో మనిషికి 'లవ్ లేయర్' అన్నమాట. మనసు యవ్వనం వాకిటిలో అడుగుపెట్టిన క్షణం...

తొలి సూర్యకిరణం తాకగానే లోకాన్ని చూడాలని తాపత్రయపడే వేకువలా....ప్రేమకోసం తహతహలాడుతుంది. తొలిసారి తను కనిపంచగానే. ఫోర్త్‌గేర్‌లో వంద కిలోమీటర్ల స్పీడులో దూసుకువెళ్తున్న బైక్, సడెన్ బ్రేక్ వేసినట్టుగా బాడీలో జర్క్... ఆమె చూపు మగాడి గుండె కింద ఫైర్ పుట్టిస్తుంది. గురుత్వాకార్షణ కేంద్రంలో కాంతి వక్రీభవనం చెందినట్టుగా ఆమె ఆకర్షణా వలయంలో అతడు వంగిపోతాడు. అతడిని చూడగానే ఆమె బాడీలో బయలాజికల్ మార్పులు... మొదట పాకెట్ సైజు మోహం స్టార్ట్ అవుతుంది. తరువాత అది పోస్టర్ సైజు ప్రేమగా టర్న్ అవుతుంది. ఆ తరువాత అది లైఫ్‌టైమ్ కమిట్‌మెంట్‌గా కన్వర్ట్ అవుతుంది.



# అమ్మాయిల మనసు గెలుచుకోవడం ఎలా ?

ఆమెకు సంబందించిన ముఖ్యమైన సందర్భాలన్నీ తేదీ, వారాలతో సహా గుర్తుపెట్టుకుని, విష్ చేయండి. డ్రెస్, జువెలరీ ఎంపికలో ఆమె తెలివిని తరుచుగా గుర్తించండి. ఆమెను ఏ విషయంలోనూ పనికిరానిదని తీసేయకండి!

సందర్భం ఏమీ లేకుండా 'ఐ లవ్ యూ' చెబుతుండండి. ఎక్కడికెళ్ళావు, ఎవరితో మాట్లాడావు అని తరచూ అడగవద్దు. 'నమ్ముతున్నాను. కాబట్టి అనుమానించడం లేదు' అని మాత్రం చెప్పండి. మీరు ఆమెను బాధ పెట్టిన సంఘటన గుర్తుచేసి మరీ సారీ చెప్పండి. నన్ను ఒక్కసారి బాధపెట్టినందుకు ఇతను ఎంత ఫీలయ్యాడు అన్న ఫీలింగ్ ఆమెకు కలిగితే పండగే! పొదుపు గురించి అప్పుడప్పుడూ మాట్లాడుతూ ఉండండి. డబ్బు దాచేవాడంటే వారికిష్టం. పిసినారి వేషాలేస్తే.... మొత్తం రివర్సవుతుంది.

భక్తురాలైతే ఆమెకు తెలియకుండ ఎప్పుడైనా ఆమె పేరిట పూజలు చేయించి ప్రసాదం ఇవ్వండి. ఆమెకు ఇష్టమైన పాటను పూర్తిగా నేర్చుకోండి. ఒకసారి పాడి వినిపించండి. (ఆమెకు మీరే ఎస్పీ బాలు)

ఆమె ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించండి. ఏ అనారోగ్యంగానో ఉన్నట్లు గమనిస్తే టేక్ కేర్ మై డియర్ అని చిన్న మెసేజ్ పెట్టండి.

ఆమె డ్రెస్ కలరో, చీర కలరో గుర్తు పెట్టుకుని 100 రూపాయలు పెట్టి మ్యాచింగ్ గాజులు కొనిచ్చినా ఫ్లాట్ అంతే!

సడెన్‌గా ఆమె చెవిని పట్టుకుని మొత్తగా 20 సెకన్లు నిమరండి. కారణం అడిగితే 'ఉరికే' అనండి.

సీజనల్ గిఫ్టులు ఇస్తుండండి. లిప్ గార్డులు, స్కిలోషన్స్ వంటివి.

మీ ఫ్రెండ్స్, రిలేటివ్స్‌లో ఫాలోయింగ్ మీకెంత ఎక్కువుంటే ఆమె మిమ్మల్ని అంత ఎక్కువగా ప్రేమిస్తుంది. అందరు కోరుకునేవాడినే స్త్రీ తనకు కావాలనుకుంటుంది.

మీ ఫోన్ రిమైండర్‌ను విరివిగా వాడుతూ ఆమెను ఆశ్చర్యపరచండి.

# ప్రేమ... ప్రేమ... ప్రేమ

టినేజ్‌లో ఉన్న యువతీయువకులు ప్రేమలో పడటం అన్నది అతి సహజమైన విషయం. అయితే కొందరు ఈ విషయంలో 'వన్‌సైడ్ లవ్' అన్న ఓ విచిత్రమైన లవ్‌లో పడిపోతారు. అందమైన ఓ అమ్మాయిని చూపి.... ఓ నూనూగు మీసాల కుర్రాడు లవ్‌లో పడిపోతాడు. ఓకే! పడనీయండి. లవ్‌లో పడిన ఈ పెద్దమనిషి నోరువిప్పి అమ్మాయ్! నిన్ను నేను ప్రేమిస్తున్నాను అని చెప్పే సహసం చేస్తాడా అంటే చస్తే చేయడు. పోని మిత్రుల ద్వారానో మిత్రిణుల ద్వారానో ప్రేమరాయబారాలు పంపి తన ప్రేమను తాను ప్రేమించే అమ్మాయి తెల్సుకునేలా చేస్తాడా... ఊహు! పోనీ తెగించి ఓ ప్రేమలేఖైనా రాస్తాడా అంటే... అమ్మో రిటెన్‌గా దొరికిపోతే రేపా అమ్మాయి అది పట్టుకొని గొడవకు దిగితేనో....! అని భయం. పోనీ సాహసం సేయరా డింభకా రాకుమారి దక్కేను అని ఎవరైనా ప్రోత్సహించినా... తెగించి ఓ ఫోన్ చేసి 'ఐ లవ్ యూ' అనగలడా అంటే అదీలేదు. ఇలా తమ ప్రేమను... తాము ప్రేమించే వ్యక్తికి ఏమాత్రం తెలియచేయకుండా.... వనసైడ్ లవ్‌లో పడిపోతారు కొందరు. ఇంతవరకూ ఒకే! కాని ఈ లవ్ ఎంత ముదిరి పోతుందంటే... భోజనం చేస్తున్నా, నీరు త్రాగుతున్నా, నిద్రపోతున్నా, నిల్చున్నా కూర్చున్నా, పుస్తకం పట్టుకు చదువుదామన్నా తాము ప్రేమించిన వ్యక్తి ఆలోచనలే... మనసును చుట్టుముట్టి ఉక్కిరిబిక్కిరి చేసి.... ఏ పనిచేస్తున్నా, కళ్ళుమూసినా, కళ్ళు తెరిచినానీవాయె అన్న రీతిగా వెంటాడుతుంటే... వన్‌సైడ్ లవ్‌లో కూడా డీప్‌గా ఇన్‌వాల్వ్ అయిపోయి.... జీవితంలో అతి విలువైనా కాలాన్ని వన్‌సైడ్ లవ్‌తో వృధా చేసుకునే పిచ్చివాళ్ళెందరో ఈనాటి యువతీయువకుల్లో ఉన్నారన్నది.... ఎవరూ కాదనలేని నగ్నసత్యం.

సహజంగా ఇలాంటి టీనేజ్ ప్రేమలు విద్యార్థి దశలోనే ఉంటాయి. కనుక... మూతి మీద మీసాలు... మెదడుకు ప్రేమజబ్బు రాకముందు చదువుల్లో ఎప్పుడూ నెంబర్‌వన్‌గా రాణించే విద్యార్థులు... ఈ ప్రేమ ఆలోచనలతో చదువుపట్ల మనసును

కేంద్రీకరించలేక..... చదువులో తీవ్రంగా వెనుకబడిపోతుంటారు. చదివే వయసులో చదువుకోకపోతే... జరిగేదేమిటో అందరికీ తెల్సిందే. వన్‌సైడ్ లవ్‌లో ఇంకా ముదురుకేసులు ఉంటాయి. తాము ప్రేమించామన్న విషయం....తాము ప్రేమించే వారికి ఏమాత్రం తెలియచేయని వీరు... ఒకవేళ తాము ప్రేమించేవారు కనుక తమనికాక మరెవర్నయిన ప్రేమించటం కానీ, పెళ్ళాడడంకానీ జరిగితే.... తీవ్ర నిరాశకు గురైపోయి డిప్రెషన్‌లోకి వెళ్ళిపోతారు. ఈ డిప్రెషన్ వీరి జీవితానికో శాపంగా మారి.... వీరి జీవన మాధుర్యాన్ని హరించి వేస్తుంది.

# వన్‌సైడ్ లవర్స్‌కి కొన్ని సూచనలు

మీ ప్రేమనే ధైర్యం చేసి 'ఐ లవ్ యూ' అంటూ మీరు ప్రేమించే వారికి తెలియచేసే సాహసం చేయలేని మీరు... ప్రేమించటానికి ప్రేమ అనే పదాన్ని ఉచ్ఛరించటానికి కూడా అనర్హులు. ఈ మాత్రం సాహసానికి వెనుకంజవేసే మీరు... రేపు ప్రేమ పర్వంలో ఎదురయ్యే ఆటంకాలను, అవాంతరాలను, అల్లకల్లోలాలను ఏం ఎదుర్కోగలరు?... కనుక వన్‌సైడ్ లవ్ శుద్ధ దండగ. మీ ప్రేమను ఎదుటివారికి తెలియజేసి.... ఒకవేళ అది బెడిసికొడితే తట్టుకోలేమేమో? అన్న భయం మీలో ఉంటే... అసలు ప్రేమించకుండా ఉండటమే బెటర్ అన్న రీతిలో టేకిట్ ఈజీ పాలసీని అవలంబించండి. ప్రకృతి అందాలను అందరూ ఎలా ప్రేమిస్తారో ఆరాధనాభావంతో ఎలా చూస్తారో అలానే మీ ప్రేమనూ భావించండి. అంతే తప్ప జీవితంలో అమూల్యమైన టీనేజ్‌ని ప్రేమ అనే దోమ చేత కరిపించి.... లవేరియాకు గురిచేయకండి. ఒకవేళ... మిమ్మల్ని మీరు కంట్రోల్ చేసుకోలేని స్థాయిలో వన్‌సైడ్ లవ్‌లో పడిపోయారే అనుకోండి.... కలలు కనండి.... అంతే తప్ప పగటి కలలు కంటూ జీవితాన్ని వృథా చేసుకోవద్దు.

# మీకు నచ్చిందేమిటి?

ఒకర్ని మీరు ప్రేమిస్తున్నారంటే... వారిలో మీకు నచ్చిన గుణాలు ఉండి ఉండాలి. ముందుగా అవేమిటో మీకు మీరే ప్రశ్నించుకోండి ఇలా....

ఆమెలో లేదా అతనిలో నాకు నచ్చిన అంశాలేమిటి? ఎందుకు నేను ప్రేమిస్తున్నాను.

ఎదుటివారిలో అస్సలు ప్రప్రథమంగా మీకు నచ్చిన అంశం ఏమిటి?

వారి నవ్వా? వారి అందమా? వారి పర్సనాలిటీనా?

బంగారంలాంటి వారి మేనిరంగా? వారి స్టక్చరా?

వారి తెలివితేటలు చూసి మీరు ప్రేమిస్తున్నారా?

మీరు కలలు కన్న మీ జీవిత భాగస్వామిని వారిలో చూడగల్గుతున్నారా?

వారి చురుకుతనం మీకు నచ్చిందా? వారిలోని చలాకీతనం మీరు మెచ్చారా?

వారిలోని క్రీడా నైపుణ్యం మీ మనసు దోచుకుందా?

వారి డ్రస్ సెన్స్ మీకు నచ్చిందా? వారి హెయిర్ స్టయిల్... స్టయిలిష్ బిహేవియర్‌కు మీరు ఎట్రాక్ట్ అయ్యారా?

మీ పట్ల వారెంత ప్రేమగా ప్రవర్తించటం... మీకు నచ్చిందా?

నవ్వుతూ నవ్వించేవారి నైజం నచ్చిందా?

ఎదుటివారి ఆస్తిపాస్తులు చూసి మీరు... వారితో జీవితాన్ని పంచుకుంటే సుఖంగా బ్రతుకుగడిచిపోతుందని భావించటం వలన వారు మీకు నచ్చారా?

వారిలోని సేవాభావం... మీరు మెచ్చిన గుణమా?

అసలెందుకు వార్ని మీరు ప్రేమిస్తున్నారు? వారిలో మీకు నచ్చిన మీరు మెచ్చిన అంశాలేమిటి? ఇలా మందు మిమ్మల్ని మీరు తరచి తరచి ప్రశ్నించుకోండి.

ఇలాంటి ప్రశ్నల్లో ఏ ప్రశ్నకు మీకు ఖచ్చితమైన జవాబు లభించలేపదనుకోండి... మీరు ప్రేమించకుండా ఉండటమే బెటర్. మీకు ప్రేమించే అర్హత లేనట్లే.

# ప్రేమించుకుందాం రండి

ప్రేమ, ప్రేమ, ప్రేమ... ఏనోట విన్నా ప్రేమ....

ఏ సినిమా చూసినా ప్రేమ...

ప్రతి సీరియల్‌లో ప్రేమ...

వయసున్న వారిలో ప్రేమ...

వయసుడిగిన వారిలోనూ ప్రేమ...

ఇందుగలదందులేదని సందేహము వలదు

ప్రేమ సర్వోపగతం ఎందెందు వెతికి చూసిన

అందందే గలదు ప్రేమ.... ప్రేమికాగ్రణి వింటే.

అవును ప్రేమ ఈ జగత్తంతా నిండి ఉంది. మనషుల్లోనే కాదు... సర్వ ప్రాణుల్లో నిండి వుంది. ప్రతి జీవిలోనూ ప్రేమ ఉంది. మనిషి జీవితంలో ప్రేమ పలు రూపాలలో ఎదురయినా...

వీటన్నింటికన్నా మధురాతి మధురమైనది, మరిచిపోలేనిది, మరుపుకురానిది, మలయమారుతమంత చల్లనిది, మాణిక్యమంత విలువైనది... ఇరు హృదయాల కలయిక ద్వారా లభించిన ప్రేమ.

ప్రేమించే అవకాశం లభించటం ఓ వరం...

ప్రేమించే మనిషి ఒకరు దొరకటం... అదృష్టం..

ప్రేమ ఒక అమృత భాండం

ప్రేమ మరణించే వారికి కూడా ఊపిరిపోస్తుంది.

ప్రేమ బలహీనుడ్ని సైతం మహా బలశాలిగా మారుస్తుంది.

ప్రేమ ఎంతటి ఉత్పాతాలనైనా తట్టుకునిలిచే శక్తినిస్తుంది.

ప్రేమ మనసును అమృత భాండంలా చేస్తుంది.

ప్రేమ అన్న ఆలోచన మనసును పండు వెన్నెల విహారం చేయిస్తుంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Love+Letters**

* * *